# ప్రేయసి ఓటమి

సివియస్.లక్ష్మి



వైఫ్ డియర్!

నువ్వు పదోతారీఖున బయలుదేరి వస్తున్నట్లు రాసిన ఉత్తరం అందింది. ఈ మూడు నెలల నుండీ పడుతున్న విరహ వేదనంతా మర్చిపోయాననుకో! ఈ మిగిలిన అయిదురోజులూ ఏ నిద్రలోనో గడిచిపోతే ఎంత బాగుండును? నువ్వు వచ్చాక...అబ్బ! ఏం చెప్పను? ఏమీ తోచడంలేదు ఆనందంతో. ఇంతాఐనాక మళ్ళా మీ శెలవలు కాన్సిల్ చెయ్యరుగదా, అప్పుడెప్పుడో వోసారి చేసినట్లు?..."

అయిదుపేజీల నిండా ఉన్న ఉత్తరం ఏ పదోసారో చదువుకుంటూ రైల్లో నా బెర్తుమీద పడుకున్నాను. తెల్లవారేసరికి మద్రాసులో ఉంటాను. ఈ శలవులు పదిరోజులూ పదిక్షణాలలా గడపేస్తాం. మళ్ళా తిరిగి బయలుదేరే టప్పుడుంటుంది, అసలు బాధ. అది తల్చుకుంటేనే దిగులైపోతుంది నాకు.

ఏమిటో ఈ ఉద్యోగాలు! ఆయన మద్రాసులోనూ నేను హైదరాబాదులోనూ. పోనీ ఉద్యోగం మానేద్దామంటే మనసొప్పదు. ఏమో! నెలకెనిమిది వందలు వచ్చే ఉద్యోగం చేతులారా మానుకుంటే మళ్ళా విచారించవలసి వస్తుందేమోనని! పోనీ ఆయనన్నా ఖచ్చితంగా ఉద్యోగం మానెయ్యాలని ఎందుకు అడగరు?

మళ్ళా ఉత్తరంలోకి వెళ్ళాను.

"క్రితంసారి వేసవి శలవలకి నువ్వు వచ్చి వెళ్ళాక ఎన్ని రాత్రిళ్ళు నాకు నిద్ర లేదో తెలుసా? ఆ సొదంతా రాసి నిన్ను బాధ పెట్టడం ఎందుకని ఉత్తరాల్లో రాయలేదనుకో! ఇప్పుడు మళ్ళీ వస్తున్నావు. నీ తియ్యటి మాటల్తో నన్ను ఆనందంతో ఉక్కిరి బిక్కిరి చేసి పదిరోజులకే మళ్లీ ప్రయాణం కద తొప్పు. మళ్ళా రెండు నెలలు దాటిన తరవాత గదా నేను శలవు పెట్టుకుని రావడం! అబ్బ! జీవితంలో ఈ పదిరోజుల తీపికోసం మూడేసి నెలలు నిస్సారంగా గడపాలి గదా! ఎప్పుడూ కలిసి ఉండే భార్యాభర్తలు ఎంత అదృష్టవంతులో గదా..."

నాకు ఇక ఏడుపొక్కటే తరవాయి. ఆయన ఉత్తరాలు ఈ మధ్య మరీ ఏడిపించేస్తున్నాయి నన్ను. ఆ ప్రేమ వరదలో ఎంత మునిగిపోతానో అంత బాధ కూడ కలుగుతుంది అది చదివితే!

మా ఇద్దరికీ సంతోషం కలిగించని ఈ ఉద్యోగంమీద ఒక్కోసారి విసుగు కలుగుతుంది. కాని ఒక్కసారిగా 'రిజైన్' చెయ్యాలంటే ధైర్యం చాలదు. ధైర్యంగా నా ఉద్యోగం మానమని మావాళ్లెవరైనా ప్రోత్సహిస్తారేమోనని ఉంటుంది లోపల. ఐతే ఆ మాట పైకి అనలేను.

అమ్మా, నాన్నా అయితే మా యిద్దరికీ ఎలా కావాలంటే అలా చేయమంటారు.

అన్నయ్యల నడిగితే, "పోనీ కొన్నాళ్ళు చెయ్యమ్మా! కాస్తంత వెనకేసుకుని అప్పుడు మానేస్తే మంచిదేమో! ఉద్యోగం దొరక్క ఎంతమంది అవస్థ పడుతున్నారో చూస్తూనే ఉన్నాంగా!" అంటారు.

ఇంక నా స్నేహితురాళ్ళ 'కొలీగ్స్' అయితే మరీ గడుగ్గాయిలు. ఆడది ఉద్యోగం మానడం కాపురం చెయ్యడం అన్న మాటే గిట్టదు వాళ్లకి.

"నువ్వు మానేసి మీ ఆయన దగ్గరకి వెళ్లడం ఎందుకే! ఆయన్నే మానేసి నీతో వచ్చి ఉండమను. ఇద్దరూ సమానంగానే సంపాదిస్తున్నారుగా!" అంటారు. ఇంకా మాట్లాడితే అంతర్జాతీయ మహిళా సంవత్సరాన్ని గురించే, స్త్రీ ఎలా బానిసగా చేయబడిందీ వగైరా మాట్లాడుతారు. అసలీ పెళ్లికాని పార్వతీ, మొగుడొదిలిన జయా వీళ్లైనంతమందిని వేర్పాటు కేసులు చేసే [illegible] మావం.

వీళ్లన్నట్లు నిజంగానే ఆయన్ని గనక అడిగితే, ఆయన ఉద్యోగం మానేసి వచ్చేస్తారు కూడా! కాని ఆయన ఉన్నతిని చూసి తరించాలని ఆశపడే నేను ఆ మాట తలవనైనా లేనే! ఇదంతా 'బానిస భావం' అనీ, ఆడది ఈ బుద్ధి మూలంగానే తరతరాలుగా అణగద్రొక్కబడిందనీ, వన్నెన్ని మాటలన్నా మాట్లాడను నేను.

ఆ మధ్య ఓ చిన్న విచిత్రం జరిగింది. మా హాస్టలు (విద్యార్థినులతో బాటు మేముంటున్న హాస్టలు) వార్షికోత్సవాలకు మమ్మల్నందర్నీ ఏదో ఒక 'ఐటమ్' యివ్వాలని మరీ బలవంతం పెట్టేశారు. అతి కష్టంమీద చిన్న గీతం తయారు చేశాం. అందులో చిన్న భాగం!


మనసుకు నచ్చిన మగని చెలిమిలో  
పంచుకున్నదే జీవితం  
అనురాగ భరిత హృదయాలే  
ఆనంద సాగర తీరాలు  
మగ జాతి పైన ద్వేషం  
మన మనసు లోని విషం.  
కాదంటే నీవు వంకజం  
చేస్తాను నీకు వందనం.

ఈ పాట విని అందరూ అభినందించారు. "ఏ పాటలో వంకజం ఎవరే?" అని

అందరూ అడగటమే. జయా, పార్వతీ రెండు రోజులు మూతి ముడుచుకుని కూర్చున్నారు నా మీద అలిగి.

ఎప్పుడు నిద్ర పట్టిందో నాకే తెలీదు. మెలకువ వచ్చేసరికి రైలు మద్రాసు సమీపానికొచ్చేసింది.

ఆయనకోసం ఆతృతగా రైలు కిటికీల్లోంచి చూస్తున్నా. అరుగో, మహానుభావులు! మరో శాస్త్రిని ఎవర్నో వెంట తీసుకొచ్చినట్లున్నారు. ఇద్దరూ కలిసి వెతుకుతున్నారు. చిరునవ్వులు చిందించే ఆ మొహం, అయిదడుగుల పదంగుళాల ఆ విగ్రహాన్ని



చూస్తే నా మనసు ఆనందంతో పొంగిపోతుంది. గట్టిగా అరిచి పిలిచాను.

మా పలకరింపు లయ్యాక అతన్ని పరిచయం చేశారు. తమ ఆఫీసుకే కొత్తగా వచ్చాడట. ఇంకా ఇల్లు దొరకలేదట.

అంటే, కొంపతీసి ఈయనతో ఉండటంలేదు గదా? అనుకున్నాను. ఖచ్చితంగా అంతే అయింది. రెండు సూట్‌కేసులూ, ఒక బెడ్డింగూ వగైరా సామానులతో ఆ శాస్త్రి ఈ మధ్య మా ఇంట్లోనే కాపురం చేస్తున్నట్లు ఇంటి కెళుతూనే తెలిసింది. నిజం చెప్పొద్దూ! నాక్కొంచెం ఒళ్ళు మండింది. అసలున్నవే రెండు గదులు. అందులో ఒకటి వంటకీ భోజనాలకి పోతే ఇంకొక్క గది అదే బెడ్‌రూము కమ్ లివింగ్ కమ్ డ్రాయింగ్ రూం వగైరా. ఇలా నేను వచ్చే టైముకి

# తీ య ని  ఓ ట మి

ఆ స్నేహితుణ్ని ఇంట్లో పెట్టుకోవడంలో ఏవన్నా తెలివుందా ? అని...

మూడురోజుల పాటు యధావిధిగా ఇద్దరికీ వండి పెట్టాను. ఆ మూడు రోజులూ మా కిద్దరికీ అతిధిదేవుని సేవాభాగ్యం మాత్రం ఘనంగా లభించింది. ఆయన ఒక్కరూ కనిపించినప్పుడల్లా కొరకొరా చూసేదాన్ని. ఆయన నావంక జాలిగా చూసేవారు, "నన్నేం చెయ్యమంటావ్?" అన్నట్లు.

ఆ మరునాడు ఆ మహానుభావుడికి ఇల్లు దొరికిందిట. బయలుదేరి వెళ్లాడు. "అమ్మయ్య" అనిపించింది ప్రాణానికి.

ఆ సాయంత్రం ఆయన కొని ఉంచిన కొత్తచీర కట్టుకుని కూర్చున్నాను. తల నిండా మల్లెపూలు పెట్టుకున్నా. నా పది రోజుల శలవలో అప్పుడే నాలుగు రోజులు గడిచిపోయాయే అని బాధ పడుతున్నా.

"హాయ్! డియర్!" అంటూ అంతలో వచ్చారు శ్రీవారు.

"ఏమిటే, రంభలా తయారయ్యావ్? ఎక్కడికన్నా ప్రోగ్రాం వేశావా?" అన్నారు.

"ఏం మీకు రంభ తెలుసా?" అందామనుకున్నాను గాని. చిరుకోపం నటిస్తూ "ఏం మీకేమన్నా వేరే ప్రోగ్రాం గానీ ఉందా?" అడిగాను.

"అబ్బే! రేపు మా పెద్దమ్మా, కొడుకూ వస్తున్నామని టెలిగ్రాం ఇచ్చారు. అతనికేదో పనుంటే ఆవిడకూడా మద్రాసు చూడాలని వస్తోంది. పొద్దున్నే ఎలాగా స్టేషనుకెళ్ళాలనుకో! వాళ్లకి ఈ శని, ఆదివారాలకి టూరిస్టు బస్సులలో టిక్కెట్లు రిజర్వు చేయించాలి. నువ్వూ వస్తావా?"

నాకు కోపం, ఉక్రోషం, కలిసి ఏడుపులా వచ్చేసింది. "ఇన్నాళ్ళుగా ఇంత ఉద్యోగం చేస్తున్నా మీరు ఒక్క నయాపైసా ఎందుకు వెనకేయలేకపోయారో ఇప్పుడర్థం అవుతోంది. ఇంతమంది బంధుమిత్రగణాలు కలవారు మీకు లోటేమిటి? ఒంటరితనమేమిటి? నా పిచ్చిగానీ..."

నా మాటలు మధ్యలో ఆపేస్తూ,

"ఏమిటీ పిచ్చి పని! నేనేం చెయ్యను చెప్పు. మన పెళ్ళయి ఎన్నాళ్ళో కాలేదు గదా! ఇన్నాళ్ళూ ఇంత దూరంలో ఒంటరిగా ఉంటూ మనవాళ్ళు ఎవరొచ్చినా ప్రాణం లేచి వచ్చినట్లుండేది. కాస్త ఆదరించి మర్యాద చేస్తుంటే ఎవరో ఒకరు వస్తుంటారు. హటాత్తుగా, మా ఆవిడొచ్చింది, మీరు రావద్దని చెబితే ఏం బాగుంటుంది, నువ్వే చెప్పు ?"

"ఏమో! ఏం బాగుంటుందో నాకు తెలీదు. అయినా రెండురోజులుకూడా నాతో ఉండటం మీకు వీలుపడదంటే ఇంత శ్రమా, డబ్బూ ఖర్చు పెట్టుకుని నేనెందుకు రావడం ?" అన్నాను. అన్నానే గానీ, అయన

ముఖంలో రంగులు మారడం చూశాక నా తప్పు తెలిసొచ్చింది.

"ఐయామ్ వెరీసారీ డియర్ ! నీకు చాలా శ్రమా, డబ్బు ఖర్చు కూడ అయినాయ్ నావల్ల. వాళ్ళందరూ ఇలా కట్టకట్టుకుని వస్తున్నారని ఏమ్మాత్రం తెలిసినా నీకు రాసి..."

ఇంతేనా నన్ను ఆయన అర్థం చేసుకొన్నది! ఏదో నా బాధలో నోరు జారి ఒక మాటంటే అదే పట్టుకుని ఎలా దెప్పిపొడుస్తున్నారో! నేనేదో నిజంగా డబ్బుకోసం ఏడుస్తున్నట్లూ, స్వార్థపరురాలిగా భావిస్తున్నారు. ఈ మాటలు వింటుంటే నిజంగానే ఏడుపు వచ్చేసింది.

ఇటువంటి పరిస్థితులలో మాటకి మాట పెరిగితే అది ఎంత దూరం పోతుందో నాకు తెలుసు. ఏదోవివేకం మనసును హెచ్చరించింది. అందుకే కళ్ళు తుడుచుకుని. ఇకమాటలు పొడిగింకుండా లేచివెళ్ళి కాఫీ తెచ్చి ఇచ్చాను.

"పదండి పోదాం" అన్నాను.

"ఎక్కడికి?"

"మీవాళ్లకు టూరిస్టుబస్సూ, వీలైతే తిరుగు ప్రయాణంటిక్కెట్లూ రిజర్వు చెయడానికి" అన్నాను నవ్వుతూ.

"థాంక్స్" అన్నారు.ఎంతో ప్రసన్నంగా మారిపోయిందాయన మూడ్.

* * *

ఆ రాత్రి పడుకో బోయేముందు.అన్నాను, "ఎంత కాలమండీ ఇలా బాధలు పడడం?'

"ఏం బాధలు బేబీ?"అడిగా రేమీతెలీనట్లు

"అదే,మీరిక్కడా!నేనక్కడా!" ఈ ప్రశ్న ఎప్పుడూ ఆయిన అడిగేదే. ఈసారి నేనడిగాను.

"ఆబాధ నేనెంత పడుతున్నానో నీకెలా చెప్పేది?నాఉత్తరాలు చెప్పడంలేదా ఆభాధ?" అంతటితో ఆ సంభాషణ ఆగిపోయింధి.

పెద్దమ్మగారి ప్రహసనం నాలుగురోజులు గడిచింది. నాకు లోపల ఎంత చిరాకుగా ఉన్నా పైకి మాత్రం ఏమీ కనిపించకుండానే గడిపేశాను. లేకపోతే ఇంక వాళ్ల బంధు వర్గాల్లో నాపేరు ఎంతగా వెళ్ళిపోతుందో ఆనక ఆయన ఎంత బాధపడతారో తెలుసు

మేమిద్దరమే ఉన్న సమయాల్లో మటుకు ఏదోరూపంగా ఒకరినొకరు సూటీపోటీ మాటలనుకొనే వాళ్లం.


నాకు తెలీకుండానే నా చిరాకు బయట పడేది.

"ఏమిటో, మళ్ళా ఎవరు దిగుతారో ?" అన్నాను వాళ్ళు వెళ్ళిపోయిన రోజున. ఇంక అప్పటికి రెండు రోజుల తరువాత నా ప్రయాణం.

"అంతా నా తప్పే అయినట్లు నన్నంటావేం బేబీ ?" అన్నారు. "కాకపోతే! వీళ్లందర్నీ ఇప్పుడు దయచేయమని నేను పిలిచానా ?"


"ఇప్పుడు నువ్వు పిలవలేదు, నేనూ పిలవలేదనుకో! వచ్చేవాళ్ళు మీ వాళ్లయినా, మా వాళ్లయినా ఏదో సర్దుకుపోవాలిగానీ."


ఆయన ఏ ఉద్దేశ్యంతో అన్నారో గానీ, ఆ మాటలతో నా నోరు మూతపడింది. మొన్న వేసవి శలవల్లో నాతో కూడ మా చెల్లీ, తమ్ముడూ వస్తామని సరదా పడుతుంటే వాళ్లని కూడా తీసుకొచ్చాను. రాత్రిళ్ళు పాపం వాళ్ళు వరండాలోనే పొవుం




రమ్య ఇద్దరికీ సంతృప్తినిస్తుంది

విశిష్టమైన ఉత్పత్తి: అల్ట్రామెరైన్ & పిగ్ మెంట్స్ లిమిటెడ్, రాణిపేట, తమిళనాడు. అమ్మకము: ప్యారీ & కో లిమిటెడ్




దని అక్కడే పడుకునేవారు. ఆ పూల తీగలున్న వరండాలో పడుకోవడం ఆయనకి ఎంత ఇష్టమయినా తప్పక లోపలే పడుకోవలసి వచ్చేది.

అప్పటికి మా పెళ్లయి ఏడాద్దాటింది కాని అయితే మేంకలిసి ఉన్నది మాత్రం సంక్రాంతికి ఒక నెల్నాళ్లు మా ఊళ్లోనూ, ఆయన శలవు పెట్టుకొని వచ్చిన నెల్నాళ్ళూ హైదరాబాదులోనూ. నా వేసవి శలవలకోసం ఆయన ఎంతగా ఎదురు చూశారో నాకే తెలుసు. మేమిద్దరం ఏకాంతంగా ఉండాలని ఆయన ఎంత కోరుకుంటారో తెలిసి కూడా, మా వాళ్లను తీసుకొచ్చినందుకు ఆయన ఏం అనుకుంటారోనని ఓ మూల బెరుగ్గానేఉంది. అయితే వాళ్లు వచ్చినందుకు ఆయన ఎంత సంతోషించారో, వాళ్ళను ఎలా ఆదరించారో చూశాక. "ఎంత మంచి వారండీ మీరు ?" అంటూ ఎన్నిసార్లు పొగిడానో! వాళ్ళను తన సొంత తమ్ముడూ, చెల్లాయిలాగ చూసిన ఆయన తీరు. తన ఔన్నత్యానికొక గీటురాయి. అటువంటి వారిని ఈ బంధువుల కారణంగా నేను తప్పు పట్టడం నాకే సిగ్గనిపించింది.

అయితే ఇది ఎప్పుడూ ఉండే సమస్యే. ఇది తీరేదెట్లా ? గంటలు గడుస్తున్న కొద్దీ నాలో బెంగ అధికం కాసాగింది. ఈ సారి ఆయన నొదిలి వెళ్లలేననిపిస్తోంది . ఈ ప్రేమైక మూర్తిసాన్నిధ్యాన్నొదిలి అక్కడ ఎడారి లాంటి జీవితం గడపాలంటే ఒకటే బాధ కలుగుతోంది.

పసపంచంలో ఉద్యోగాల కోసం విడిగా ఉండే భార్యాభర్తలందరూ ఇలాగే బాధలు పడతారా? మనసు గట్టి చేసుకుని కొన్నాళ్ళిలా అలవాటు చేసుకుంటే నాకూ అలవాటవుతుందేమో ! కాని, జీవితమంతా నింపుకోగల ఈ మధుర క్షణాల నుండి విలువైన ఎన్నో సంవత్సరాల జీవితాన్ని వ్యర్థం చేసుకొంటున్నానేమో !

కొన్నాళ్లు దూరంగా ఉండడంతో భార్యాభర్తల మధ్య ప్రేమ ఇనుమడిస్తుందనీ, ఎప్పుడూ కలిసే ఉండేవాళ్ళ మధ్య అలవాటు వల్ల పొరపొచ్చాలు రావడం సహజమనీ కొన్ని 'థియరీ'లు నాలో ఉండేవి. ఆ భావాలన్నీ శుద్ధ అబద్ధాలులా అనిపించాయా క్షణంలో.

ఈ ఆలోచనలతో నిద్దే రావటం లేదా రోజు. అర్ధరాత్రి ఆయన్ను తట్టి లేపాను.

"ఏమిటి ?" అంటూ నా చుట్టూ చేతులు వేసి దగ్గరకు తీసుకుంటూ అడిగారు.

"ఏవండీ! రేపు నేను వెళ్లిపోవాలి" అంటూ కళ్లనీళ్లు పెట్టుకున్నాను.

"ఛ! ఏమిటీ వేలతనం! మరి ఆశయంతో ఉద్యోగం చేస్తున్నదానివి కదా, ఇలా బాధపడితే ఎలా! పాపం నిన్ను మాటి మాటికి రమ్మని నేనే బాధ పెడుతున్నానేమో!"

ఆయన మాటలకి నవ్వాలో ఏడవాలో అర్థం కాలేదు. ఏమిటీ! నే నేదో ఆశయం కోసం ఉద్యోగం చేస్తున్నానా! ఏమిటబ్బా అది! తనే నన్ను రప్పించి బాధ పెడుతున్నారా! అనాలనే అంటున్నారా ఈ మర్యాద మాటలు!

ఓరగా చూస్తూ, "అయితే నేను రాకపోయినా మీకు ఫరవాలేదు?" అడిగాను.

"అది నా హృదయాన్నడుగు" అంటూ నా తల తన గుండెల మీదికి లాక్కున్నారు.

నేను గోముగా, "ఎందుకండీ నాకీ ఉద్యోగం! నేను మానేస్తానండీ" అన్నాను.

"పొరపాటున నువ్విన్నాళ్ళూ నాకోసం ఉద్యోగం చేస్తున్నానని మాత్రం అనుకోవడం లేదు గదా! ఏదేమైనా ఈవేళ నీ నోటినుండి ఎంత తియ్యటి మాట విన్నాను! ఇది నిజమేనా! దీనికి తగిన తీపి నీకేం ఇవ్వగలను?"

ఆ పైన నిముషంపాటు మాటలు లేవు.

ఆయనను విడిపించుకుని అడిగాను, "మీ రిన్నాళ్ళూ నన్ను ఎందుకీ ఉద్యోగం చెయ్యనిచ్చారు? మాన్పించలేక పోయారా?"


"నీలో ఇంత అద్భుతమైన, నాకు కావలసిన వేలతనం ఉందని తెలీక" అన్నారు. నాకర్థం కాలేదు ఆయనే మళ్ళా,

"పిచ్చి జేబీ! మొదట్లోనే, నిన్ను ఉద్యోగం మానేసి రమ్మంటే వచ్చేదానవో లేదో నాకు తెలీదు. వస్తావనే నమ్మకం ఉంది కానీ, తీరా అందుకు వ్యతిరేకంగా జరిగితే నా

త్వరలో

'మంగదిక్కు'

సిం యల్





# సత్వర నివారణకు శక్తివంతమైన మరియు విశ్వసనీయమైన అనాసిన్ తీసుకొనండి.

**బలీయమైనది!** అనాసిన్ నొప్పిని త్వరితంగా తగ్గిస్తుంది ఎందువలనంటే ప్రపంచమంతటా డాక్టర్లు సిఫారసు చేసే బాధా నివారక పదార్థాలను అది ఎక్కువగా కలిగియున్నది.

**విశ్వసనీయమైనది!** అనాసిన్ డాక్టరు ఇచ్చే విశ్వసనీయమైన ప్రిస్క్రిప్షన్ లాగా ఒక మందుల మిశ్రమం. అందువల్లనే లక్షలాది ప్రజలు అనాసిన్‌ను తీసుకొంటారు మరియు సిఫారసు చేస్తారు.

*జలుబులు మరియు ఫ్లూ, తలనొప్పి, నడుము నొప్పి, కండరాల నొప్పి మరియు పంటి నొప్పికి బాగా పనిచేస్తుంది.*



శక్తివంతమైన మరియు విశ్వసనీయమైన
**అనాసిన్**

భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పి నివారిణి.

Regd. User of TM: Geoffrey Manners & Co., Ltd. A2-8/76

## తీయని ఓటమి

అభిమానం బాగా దెబ్బ తింటుంది. అదీగాక నువ్వు ఏదన్నా ఆశయం కోసం అంటే ఉదాహరణకి, మీ నాన్నగారికో, తమ్ముళ్ళకో సహాయం చెయ్యడం కోసం ఉద్యోగం చేస్తున్నావనుకో, అటువంటి పరిస్థితిలో ఏం చెయ్యడానికి నీకూ ఇబ్బందిగానే ఉంటుంది. తీరా మానేసినా, తరవాత ఎప్పుడైనా నా కోసం నీ ఉద్యోగం త్యాగం చేశానన్న భావమే ఉంటుంది నీలో..."

"అబ్బ! ఎన్ని ఆలోచించారండీ?" అన్నాను వేళాకోళంగా.

"కాదంటావా! నా ఊహాలు నిజమయ్యే అవకాశం లేదంటావా?"

"ఎలా అంటాను? నా పతిదేవుడి తెలివికి పొంగిపోతాను కానీ! అయితే మరి ఏం చేద్దామనుకున్నారు? ఇలా బాధలు పడటానికే నిశ్చయించుకున్నారా?"

ఆయన నా ముంగురులు సవరిస్తూ,

"అందుకే చిన్న నాటకం ఆడాను. నిన్ను ఈసారి రమ్మని మరీ పిచ్చెక్కించేటట్లు ఉత్తరాలు రాసి, నువ్వు వచ్చేటప్పటికి ఈ బంధు, మిత్ర వర్గాలను ఏర్పాటు చేశాను. నేననుకున్నట్లు నీలో బాధ కలిగాక, నీద్వారానే నీ ఉద్యోగానికి ఉద్వాసన ఇప్పించాలని ఉద్దేశం. ఈ ప్రవర్తన నీకు కోపం, అసహ్యం కలిగిస్తుందేమోననే భయం ఉన్నా, ఈ అవకాశం కూడా ఉందని నా నమ్మకం. దేవిగారు నేననుకొన్నట్లుగానే రియాక్టయి ఈ వరం ప్రసాదించారు. ఈ దీనుడిమీద కోపం మాత్రం వద్దు దేవీ!"

ఎంత తీయని ఓటమి! "ఈ సంతోషమే ఓటమియైతే, ఓ ప్రభూ! ఎప్పుడూ ఈ దేవుడిముందు నాకిటువంటి ఓటమినే ప్రసాదించు" అని దేవదేవుణ్ణి ప్రార్థించాను.

ఆయన కళ్ళల్లో వెలిగే సంతృప్తి చూసి నా మనసు పొంగిపోయింది.

"నా ఉద్యోగానికి గుడ్‌బై! ఓ రిజిగ్నేషన్ లెటర్ రాసిపెట్టండి గురూ!" అన్నాను.

"అంత తొందరపడకు గురూ! బాగా ఆలోచించు..."

"మళ్ళా నాతో పిరికిమందు పోస్తున్నారు. నో సెకండ్ థాట్స్" అన్నాను.

"అసలిప్పుడు థాట్స్ వద్దు కావలసినదిదే ము … …"